
# రూపవతి

డా.. ఎ.పి.విఠల్

ఇది ముప్పై సంవత్సరాలనాటి వుదంతం. మధ్యాన్నం అప్పుడే నిద్రపడుతున్నట్లున్నది. ఇంతలో ఫోను. ఆ సమయంలో నిద్ర చెదిరిపోతే అసహనం. అయినా తప్పదుగదా! బద్ధకంగా లేచి ఫోను అందుకున్నాను. హాస్పిటల్ నుండి. పురుగుల మందుతాగిన ఒక పేషెంటును అప్పుడే తీసుకు వచ్చారట.! అదీ విషయం.



"రాములు వున్నాడా?" వెంటనే అడిగాను. రాములంటే మా కాంపౌడర్. 'ఉన్నాడని, ఆ పనిలోనే వున్నాడనీ సమాచారం. వెంటనే హాస్పిటల్‌కు వెళ్లాను. హాస్పిటల్ ఒక చివర ప్రత్యేకించి ఒక గది వుంది. దాదాపు పాతికమంది- ఆ గది బయట గుమికూడి వున్నారు. లోపలనుండి రాములు, అదేశాలూ, అరుపులూ!

''ఉఁ– తాగు.. తాగాలి.. అట్లా గుక్కెడు, గుక్కెడు, 'ఛాయ్' తాగినట్లు కాదు. గడగడా తాగాలి! నువ్వు నేను చెప్పినట్లు ఈ నీళ్లన్నీ తాగుతావా? లేదా? చెప్పు...తాగకపోతే, ఈ రబ్బరు గొట్టం గొంతులోకుండా పొట్టలోకి పంపించి, పశువుల దవాఖానాలో వాటిచేత తాగించినట్లు తాగిస్తాను.''

నేను రూంలోకి వెళ్లాను. ఆ మందు తాగిన అమ్మాయికి పాతికేళ్లుంటాయి. రాములు నా రాకకు ప్రత్యేకించి స్పందించకుండా, తన పనిలో నిమగ్నమయి వున్నాడు.

''ఎట్రోఫిన్ యిచ్చారా?'' అని అడిగాను.

''ఐ.యమ్.ఐ.వి. యిచ్చానండీ.'' అని మరో కాంపౌండర్ ప్రకాశ్ చెప్పాడు.

''మందు తాగి అరగంట అయ్యిందట.'' అంటూ, ప్రకాశ్ నా చేతికి టార్చి లైటు యిచ్చాడు. నేను పేషెంటును పరీక్షించాను. యేదో మోతాదులో మెత్తంమీద పురుగుల మందు తాగినట్లేవుంది. రాములు తన పనిలోనే వున్నాడు.

''ఉఁ ఇక కక్కాలి!.. వేళ్లు లోపలికిపోనిచ్చి వాంతి తెప్పించుకుని కక్కాలి! అలా పైపైన కాదు. అంగిల్లో లోపలిదాకా వేళ్లు పోనియ్యాలి! ఊఁ కక్కాలి. అట్లా కళ్లెవూసినట్లు కాదు. బాగా, కడుపులో పేగులు బయటకొచ్చేట్లు కక్కాలి! నేనసలే మంచోణ్ని కాదు. నువ్వు నీ అంతట కక్కుతావా నన్ను కక్కించమంటావా! ప్చ్! ఇట్టా యినేట్లు లేవు గానీ– ప్రకాష్, ఆ స్టమక్ ట్యూబ్ అందుకో... తెస్తున్నావా....అఁ అట్టా– అట్టాగే... ఇంకా ఉఁ కక్కాలి.''

ప్రకాష్ ఒక సీసా నిండా ఆ కక్కుతున్నదాన్ని పట్టాడు. ఆ తతంగం అయ్యేంత వరకూ. నేనక్కడే వుండి, అయిన తర్వాత మళ్లీ ఒకసారి ఆ అమ్మాయిని పరీక్షించి నా ఒ.పి. రూమ్ పక్కగా వున్న ఎమర్జెన్సీ రూమ్‌కు మార్పించాను. నా సూచనల మేరకు అక్కడ, ఐ.పి.ఫ్లూయిడ్స్, యెట్రిపిక్ అదీ వేసి వైద్యం ఆరంభమయింది. ఏమాటకామాటే చెప్పుకోవాలి! ఇలా 'మందు' తాగి వచ్చిన వాళ్ళ చేత కక్కించడంలో రాములు తనకు తానే సాటి. సామ, దాన, బేధ, దండోపాయాల్లో, చివరి అస్త్రమే తన ప్రధాన ఆయుధం. అప్పుడు నేను ఆ అమ్మాయి దగ్గరకు వెళ్లి మంచం పక్కనే నిలబడి–

''ఎంత సేపయిందమ్మా పురుగుల మందు తాగి?'' అని అడిగాను. ఆమె మాట్లాడలేదు.

''చెప్పు, డాక్టరుగారు అడుగుతుంటే చెప్పవేం. నువ్వు చెప్పకపోతే, యెందుకైనా మంచిది అని లోపల నరాల్లో వున్న యిషం కూడా, బయటపడాలని, మళ్లీ కక్కించాల్సివుంటుంది. ఇందాకటిలాగా యింకో రెండుమూడుసార్లు'' అని రాము బెదిరించినట్లు అన్నాడు.

ఆ అమ్మాయి నిజంగానే బెదిరిపోయినట్లుంది. ''అరగంట అయివుంటుందండీ.'' అన్నది.

''ఎంత తాగావు?''

''కొంచెమే. రెండు మూడు గుటకలు తాగుంటాను.''

''ఆ సీసాలో అంతే వున్నదా?''

ఆమె తరుపు వాళ్లెవర్నీ ఆ గదిలోకి రానివ్వలేదు. కొంచెం బెరుకుగా చూసింది.

''మీ వాళ్లెవర్నైనా లోపలికి పిలిపించమంటావా?''

వద్దన్నట్లు తల అడ్డంగా వూపి..'' ఇంకా సీసాలో మందు వుందండీ.. కానీ ఆ మూడు గుటకలూ వేసే సరికి, చచ్చిపోతానేమోనని ఒక్కసారిగా భయం వేసింది. మిగిలిన మందుతో సహా ఆ సీసా విసిరేసాను.

''నిజమేనా?''

''నిజమేనండీ...నా బాబు మీద వొట్టు.'' అంటూ యేడవసాగింది.

''ఇప్పుడు యేడవడం దేనికి?''

''దడదడగా వుందండీ.. భయమేస్తున్నది. డాక్టరుగారూ, నేను బతుకుతానా? నా కొడుకు, యెనిమిది నెలలవాడు.. ఇప్పుడు నాకు చావాలని లేదు. వాడికోసమైనా బతకాలని వుంది. ఇంకెప్పుడూ... ఇలాంటి తప్పుడు పని చేయను. నన్ను బతికించండి'' అంటూ ప్రాధేయపడసాగింది.

ఏమీ భయం లేదమ్మా! నువ్వు యెక్కువగా తాగలేదంటున్నావు. వెంటనే కక్కించే పనిచేశాము. ఆ 'విషం' ఇంకా రక్తంలోకి పూర్తిగా పోయుండదు. ఆ విషానికి విరుగుడుగా తగిన మందులు వాడుతున్నాం. ప్రాణ భయం యేమాత్రం వుండదు. ధైర్యంగా వుండు'' అంటూ తలని మురుతూ ధైర్యం చెప్పాను.

''దడ, దడగా వున్నది. చచ్చిపోతేనేమోనని భయంగా వుంది. డాక్టరు గారూ మీరు మా అన్నలాంటివారు. నా కొడుకు.. వాణ్ని తలుచుకుంటేనే గుండె చెరువవుతున్నది. నా చర్మంతో మీకు చెప్పులు కుట్టించినా, జన్మజన్మలకూ ఈ రుణం తీర్చుకోలేను. నాకొడుకు.. తండ్రి యెంత మంచోడయినా, తల్లి లేకపోతే.. ఓ... తలుచుకుంటేనే.. ఈ ఒక్కసారికీ మన్నించండి. నన్ను బతికించండి.'' అంటూ యేడుస్తున్నది.

''ఏమీ భయపడాల్సింది లేదని చెప్పానుగదా! నువ్వు ధైర్యంగా వుండాలి. నీకేమీ కాదు. నీ ప్రాణానికి, నా ప్రాణం అడ్డం. సరేనా! ఇకనేం..నేను బతుకుతాను అనుకుంటూ కళ్లు మూసుకుని ప్రశాంతంగా వుండు.'' అని చెప్పి మరొకసారి ఆమెని పరీక్షించి– ఇంకా యేవేం మందులుయివ్వాలో, యెలా కంటిపాపలను పరీక్ష చేసుకుంటూ వుండాలో ప్రకాష్‌కు చెప్పి నా 'ఒపి' రూమ్‌లోకి వచ్చాను. నేను నా కుర్చీలో కూర్చున్న తర్వాత, ప్రకాష్ అమ్మాయి తరుపు పెద్దమనిషిని లోపలకు పంపాడు. 'భూసామి' లోపలికి వచ్చాడు. వివరంగా కాకపోయినా, ఆ భూసామిని గురించి కొంచెం చెప్పాలి! నేను కమ్యూనిష్టు భావాలు గల వాడినని హనుమారెడ్డికి అదే భూసామికి తెలుసు. అందుకని యెప్పుడైనా తీరికగా వున్నప్పుడు, నాతో వాదనకు దిగుతాడు.

''మీవాళ్లు నన్ను 'భూసామి' అంటారు గదండీ! ఈ యేడు చూడండి. మూడేళ్ళుగా యిదే తంతు అనుకోండి! పదిహేడు యకరాలు పారాల్సిన బాయి.. యెండిపోయింది. పదమూడెకరాలు పారాల్సిన బాయిలో, మోటారును పాతాళానికి దించినా,

''డాక్టరు గారూ మీరు మా అన్నలాంటివారు. నా కొడుకు.. వాణ్ని తలుమకుంటేనే గుండె చెరువవుతున్నది. నా చర్మంతో మీకు చెప్పులు కుట్టించినా, జన్మజన్మలకూ ఈ రుణం తీర్చుకోలేను. నాకొడుకు.. తండ్రి యెంత మంచోడయినా, తల్లి లేకపోతే.. ఓ.... తలుచుకుంటేనే.. ఈ ఒక్కసారికీ మన్నించండి. నన్ను బతికించండి.'' అంటూ యేడుస్తున్నది.

గళాసుడు నీళ్లు రావడం లేదు. నానా అగచాట్లు పడుతున్నాను, అయినా మీరు నన్ను 'బూసామి' అనడం మానుకోరు. ఇదుగో సూడండి. ఈ జేబులో బీడికట్ట– ఈ జేబులో సిజర్ పెట్టె..పట్నం వస్తే సిగరెట్టు, మావూరి పొలిమేరల్లోకి రాంగానే మళ్లీ బీడి.. ఇదీ దొంగ బతుకు.. ఆంధ్రాబ్యాంకులో, ప్యూను శామ్యూలు వున్నాడు చూశారా.. దొరబిడ్డ! కడుపులో నీళ్లు కదలవు. ఎప్పుడూ యిస్త్రీ మడత నలగదు. బర్కిలీ తప్పతాగడు. నన్ను చూశారుగా ఈ నీరుకావి బట్టలూ అవీ. అయినా మీరు వాణ్ని కార్మికుడు. మీవాడు అనుకుంటారు. నన్ను 'బూసామి' అంటారు. అదేందీ? వర్గశతృవు అని అంటారు. అనండి.. అనండి. అయినా మీరెందుకులెండి అనడం. నేనే యికనుండి బూసామి అని చెప్పుకుంటాను. ఎవురన్నా నీ పేరేమిటి అని అడిగితే 'బూసామి' అనే చెప్తాను.'' అని గలగలా నవ్వేవాడు.

''అయితే ఒకపని చేద్దాం హనుమారెడ్డీ...నీకున్న భూమి అంతా శామ్యూలుకిచ్చెయి. శామ్యూలు జేసే ప్యూన్ పని నీకిప్పిస్తా– సరేనా?'' అనేవాణ్ని.

''అబ్బో! మీరు శానా గడుసువారండీ....'' అని గడుసుగా తప్పించుకునేవాడు. మనిషిది ముక్కుసూటిగా అడిగే తత్వం..బోళాశంకరుడు.

బూసామి నా యెదురుగ్గా కుర్చీలో కూర్చుంటూ...''ఆ పిల్ల మా పెత్తల్లి మనవరాలేనండీ. ఇప్పుడు యెట్టావుంది?'' అని ఆదుర్దాగా అడిగాడు.

''ప్రాణ భయం లేదనే అనుకుంటున్నాను. ఆయినా ఒకటి రెండురోజులు గమనించాలి!'' అన్నాను.

''మీరామాత్తరం ధైర్నం జెబితే సాలండీ.. పిల్ల తెలివైందే. తొమ్మిదో, పదో సదివిందికూడాను. అబ్బాయి కూడా శానా మంచోడు. అత్తమామలూ మంచోళ్లే. పైగా పండంటి కొడుకు.. మరి యెందుకీ అగాయిత్యం చేసుకున్నదో, అత్తా, మావ, పొలానికెళ్లారు. మొగుడు ఈ వూరే యేదో పనిమీద వచ్చిండంట. మా యింటి దగ్గరే వాళ్లిల్లూను. ఆ పిల్లే 'యిట్టా జేశానని' మా యింటికి వచ్చి మా ఆడోళ్లకు సెప్పింది. ఎంటనే తీసుకొచ్చినా– వాళ్లందరికీ, పుట్టింటారికి కబురు పెట్టాను.'' అని వివరించి– ''ఏం బయపడాల్సింది లేదుగదా!'' అని మళ్లీ అడిగాడు.

''ఏంలేదనే అనుకుంటున్నాను. హనుమారెడ్డి! ఇంటికి వెళ్లి మళ్లీ వస్తాను.'' అని మళ్లీ ఒకసారి ఆ అమ్మాయిని పరీక్షించి యింటికి వెళ్లి ఒక గంటలో వచ్చాను. రాంగానే మళ్లీ ఆ అమ్మాయిని ఒకసారి చూసి, నా ఒ.పి.లో కూర్చున్నాను. ఒ.పి. అయి, హాస్పిటల్ వున్న పేషెంట్లను చూసేసరికి రాత్రి తొమ్మిది గంటలయింది.

'బూసామి' లోపలకు వస్తూ తనతోపాటు, ఆ

అమ్మాయి పెనిమిటి రాఘవేంద్రరావును కూడా తీసుకు వచ్చాడు.

"నేననుకున్నంతా అయ్యిందండీ.. ఈ రఘుకి వేలువిడిచిన మేనత్త ఒక 'లంకిణి' వుందండి. మావూరే. తన కూతుర్ని యీడికిచ్చి చేద్దామనుకున్నదండీ.. ఈడేమో దాన్ని కాదని, ఈ పిల్ల పేరేంటి.. ఆఁ గుర్తొచ్చింది. రూపవతి, రూపవతిని చేసుకున్నాడు. అప్పటినుండి యేదో సందు చూసుకుని, ఈ పిల్లను యకసెక్కం జేయడం...యేదించడం, చేస్తున్నది. నిన్నగాక మొన్న ఆ లంకిణి కూతురు నిచ్చితార్దానికి, ఈ పిల్ల కూడా దాని యింటికెల్లింది. ఈపిల్ల తన కొడుక్కి పాలిచ్చుకుంటా ఒక సోట కూసునుందట! ఆ అదను చూసి, ఈపిల్ల దగ్గరకు లంకిణి వచ్చి " ఏమె. నాకల్లుడు కావలిసినోణ్ణి నువ్వెగరేసుకుపొయ్యావు! అడుక్కునే దానికి లచ్చిమి అని పేరు బెట్టినట్టు, మీ అయ్య నీకు రూపవతి అని పేరెందుకు పెట్టాడే! నల్లతోలు, సాలదన్నట్టు మొగాన ఆడ ఆడ స్పోటకం మచ్చలు! కాకిముక్కుకు దొండ పండులె, అడి సరసన నువ్వేమిటే! వాడు సరే తావలచింది రంబ, తా మునిగింది గంగ అన్నట్టు నిన్ను కట్టుకున్నాడనుకో...నీకైనా వుండక్కర్లా! మీ ఇద్దరిని జూసి నలుగురూ నవ్విపోతారన్న సిగ్గన్నా నీకు లేదంటే!" అంటూ గయ్ మని ఈ పిల్లమీద లేచిందంట! పాపం ఈపిల్ల బిత్తర పోయి, అట్టాగే నిలబడిపోయిందట. దానినోటి దాష్టీకానికి దడిసి. అక్కడ దగ్గర పట్టలేకున్న మా ఆడోళ్లు, ఇంకా ఆడజనం జేరి ఆ లంకిణి నోట్లో గడ్డి పెట్టారంట! అయితే అదీ దాని నోటి దురద ఆగితే గాదా!

"డాక్టరుగారు..విషం యెమన్నా తల్లోకెక్కిందా..నాకేం కాదు గదా! నాకీ యెక్కిళ్లు తగ్గేవరకూ మీరు యింటికి వెళ్లొద్దండీ.. నా కొడుకును అనాధను చెయ్యాలనుకున్నాను. నేనేం తల్లిని? ఇక ఇలాంటి పని కలలో కూడా వూహించను." అని యెడుస్తున్నది.

"ఇప్పటికైనా మించిపోయింది లేదే! నా కూతురికి యియాల నిచ్చితార్దమే నీ మొగుణ్ని వొప్పించు. ఆ వచ్చిన వాళ్లను యెనక్కిపొమ్మని నీ మొగుడికి నా కూతుర్నిచ్చి జేత్తా! సినిమాలకు సికార్లకు, అదీ వాడు, దిరిగినా సూడముచ్చటగా సిలకా గోరంక లల్లే వుంటారు. నువ్వు ఇంటో ఒక మూల పడుండు, వండి వార్చి పెట్టేందుకు. ఇంకా అట్టా నిబడ్డావు దిష్టి బొమ్మలాగా- పైగా ఈ మొకానికి ఒక కొడుకు కూడాను..." అంటూ మళ్లీ యాగీకి యెత్తుకుంది. ఇక లాభం లేదని, ఆడోళ్లందరూ కల్పించుకుని

"ఏమిటే ఆ వాగుడు? అందుగ్గాదూ, నిన్ను అందరూ లంకిణి అనేది. దెయ్యమేమన్నా పట్టిందా? యాప మండలతో నాలుగు తగిలిచ్చమంటావా? ఏమిటా కారుకూతలు? అన్నం దింటన్నావా అసుదాం దింటున్నావా? నువ్వు యిట్టాంటి దానివని తెలిత్తే ఈ వచ్చిన సంబందంకూడా ఇరిగి పోద్దే- ఇగ నీ కూతురు బతుకు బుగ్గయిపోద్ది. సుప్పనాతి సూర్పనకా.." అంటూ లంకిణిని గుంజి అవతల పడేశారంట! పాపం, ఈపిల్ల, అదే రూపవతి- గుడ్లనీళ్లు గుడ్డ కక్కుంటూ, వాళ్లింటికి వెళ్లిందట! ఈ లంకిణిలాంటోళ్లను ఇల్ల మద్దెన వుండనిస్తే యిట్టాగే మడుసుల పానాలు తోడేత్తారు" అంటూ హనుమారెడ్డి ముగించి, తనతో వచ్చిన రాఘవేంద్రరావు వంక చూశాడు.

"మొన్నటినుండి, రూప దిగులుగా, ముభావంగా వుంటున్నది. ఎప్పుడూ చలాకీగా, నవ్వుతూ నవ్విస్తూ వుండేది. ఇట్లా పరధ్యానంగా వుండేసరికి, మొన్నరాత్రి- "యెదురకు అట్లా వున్నావు?" అని అడిగానండి.

"ఎట్లా వున్నా?" అని అడిగింది.

"ఏమిటో దివాలా యెత్తినట్లు అదోరకంగా వున్నావు." అన్నానండి.

"ఏంలేదు. యెదో కొంచెం చిరాగ్గా వున్నట్లుంది. అంతే." అన్నదండి రూప.

"ఏమైనా- బాబు తర్వాత.. మళ్లా..?!" అని నవ్వించేందుకు అన్నాను.

"ఇంకా నయం. నాలాంటి దానికి బాబు పుట్టడమె గొప్ప- మళ్లానా?" అప్పటికే రూప గొంతు పూడుకుపోతున్నది.

రూపను దగ్గరకు తీసుకుని " నిజం చెప్పు. ఎందుకట్లా వున్నావు? ఎవరైనా యెమైనా అన్నారా?" అని లాలనగా అడిగాను. ఒక్కసారిగా రూపకు దుఃఖం పొర్లుకొచ్చింది. అట్లా యేడుస్తూనే మా మేనత్త తనని యీసడించుకుంటూ, అవమానిస్తూ అన్న మాటలు చెప్పింది. ఒక్కసారిగా మా మేనత్త పై కోపం, అసహ్యం పెల్లుబికాయి. అయినా తమాయించుకుని పకపకా నవ్వాను. ఎందుకు నవ్వుతున్నావు అన్నట్లు కళ్లు తుడుకుంటూ నావంక చూసింది. మెల్లిగా తీసుకు వెళ్లి మంచం మీద కుర్చోబెట్టి "మా మేనత్తను లంకిణీ అని అందరూ యెందుకు అంటారో యిప్పుడైనా తెలిసిందా! ఇట్లాంటి పిచ్చి, యెచ్చి కూతలు కూస్తుందనీ, యెదుటి వాళ్లను యేడిపించడంలో ఆమెకు ఆనందం అనీ... అట్లాంటిది, తెలిసో తెలియకో యేదో వాగితే, నువ్వెందుకు నోరుమూసుకున్నావు? నాకయితే మాటకుమాట, వడ్డిస్తావుకదా! నా మొగుడికళ్లు పెట్టుకుచూడు అని నాలుగు అంటించకపోయావా? పిచ్చిదానా! నాకు నువ్వు నిజంగా నచ్చబట్టే నిన్ను చేసుకున్నాను." అన్నాను.

"నన్ను వోదార్చేందుకు అంటున్నావేమో! నీ పక్కన నడుస్తుంటే కాకిముక్కుకు దొండపండల్లే వుంటుందని నలుగురూ నవ్విపోతారంట గదా! యేమో మనకేం తెలుస్తది? అట్లాగే అనుకుంటున్నారేమో!" అంటూ మళ్లీ దిగులుగా మొకం పెట్టింది.

"చూడు, అందం అన్నది చూసేవాళ్ల అభిరుచిని బట్టివుంటుంది. నీకు యెప్పుడు చెప్పలేదు. ఇప్పుడు చెప్తున్నాను విను. మన పెళ్లయిన తర్వాత నాతోగుడా- "ఏరా. అల్లుడా, నీకు నీ పెళ్లాంకంటే రంభా దొరకలేదా" అని అంది. మేనళ్లన్ని కదా ఆట పట్టిద్దామని నేను కూడా- నీ కుతుర్ని చూస్తే నీకంటికి పాలరాయి బొమ్మను చూసినట్లుంటది గానీ, జీవమున్న ఆడమనిషిలా అన్పించదు. ఆ రాయిని కట్టుకున్నా నీ కూతుర్ని కట్టుకున్నా ఒకటే అనిపిస్తుంది. ఆ పాలరాయి బొమ్మకావాలనుకునే వాడూ వుంటాడులే, గానీ, నువ్వు- నీ నోరు, నీ తీరు తెలిసిన వాడెవడైనా నీ అల్లుడయ్యేందుకు యిష్టపడతాడా?- అయినా యెవడో అమాయకుడు వుండకపోతాడా! మా రూపవతి నాకు బాగా నచ్చింది. నువ్వు వెటకారంగా అన్నా, అత్తా- మా రూపవతి నాకు రంభకేమీ తీసిపోనట్టుంటుంది." అని చెప్పాను. అయినా రూపవతి యింకా బాధ పడుతున్నట్లే వుంది. మంచంమీద దూరంగా జరిగి కూర్చున్నది.

"ఇపుడు యింకో నిజం చెప్తున్నాను విను. నిన్ను చూసిన క్షణమే ఆడతనాన్ని చూసినట్లనిపించింది. అంతకన్నా యేం జెప్పను. మగాడికి అంతకన్నా కావల్సిందేముంది?" అని కూడా చెప్పానండీ అంటూ సిగ్గుపడ్డట్లు తల దించుకున్నాడు.

బూసామి అందుకున్నాడు. "మా రఘు అప్పుడపుడు పాటలు కూడా రాత్తాడండీ.. మీ కమ్యూనిష్టోళ్ల పాటలు రాసి పాడుతుండేవాడు. పెళ్లయినతర్వాత అడి పెళ్లాంమీద గూడా కవిత్వం అల్లాడంట! ఆ మధ్య పొలంలో కలిసి చెప్పాడు. "ఏరా.. యెప్పుడూ ఆ కూలోళ్ల పాటలేనా?" అంటుండగానే "ఏం. ఆ పాటలకేం తక్కువయింది? అవి జనం పాటలు. వాటిలో జీవం వుంటుంది.. అయినా మావా! ఈమధ్య నీకూతురి మీద కూడా పాటలు రాస్తున్నగా అప్పుడప్పుడు..." అన్నాడు. సిగ్గుపడుతూ... ఒక్కసారి పాడరా అని బలవంత పెట్టంగా పెట్టంగా.. ఒక పాట పాడాడు. ఆడు పాటలు రాస్తాడు గానీ, పాడడండీ. తన గొంతు బాగోదని- అలాంటియన్నీ గుర్తుంచుకునే వయసా నాది గానీ... ఆ సందమామకు మచ్చలేకపోతే సందమామ యెట్ట అవుద్ది? ఆ ఆడతనం, జానతనం లేకుంటే రూపవతి అవుద్దా? అన్నట్టు యేదో యిట్టా వున్నట్టుంది. అరే రఘూ- నీ పెళ్లానికి యినిపిచ్చావురా ఈ పాట' అని అడిగాను. ఆ పిల్ల ఆ పాట కాగితం దీసుకుని తన పెట్లో బద్రంగా దాచుకుందంట!

ఇంతలో రూపవతి వద్దవున్న వాళ్లమ్మ "అయ్యా- పిల్లకు, యెక్కిళ్లు వస్తున్నాయి.. ఒక్కసారి వచ్చి చూడయ్యా..." అంటూ గభరాగా చెప్పింది.

నిజానికి, ఆ పురుగుల మందుకు ఈ యెక్కిళ్లకూ, యేమీ సంబంధం వుందనిపించలేదు. మిగతా అంతా మామూలుగానే, సజావుగానే వుంది. కానీ రూపవతి బాగా భయపడ్డట్లుంది.

"డాక్టరుగారు..విషం యెమన్నా తల్లోకెక్కిందా..నాకేం కాదు గదా! నాకీ యెక్కిళ్లు తగ్గేవరకూ మీరు యింటికి వెళ్లొద్దండీ.. నా కొడుకును అనాధను చెయ్యాలనుకున్నాను. నేనేం తల్లిని? ఇక ఇలాంటి పని కలలో కూడా వూహించను." అని యెడుస్తున్నది.

"ఏం భయం లేదు! సరే! తగ్గేవరకూ నేనిక్కడే వుంటాను, అని చెప్పి అందుకు యింజక్షన్ యిచ్చి ఒక గంట వరకూ అక్కడే వుండి, ఆ తర్వాతనే యింటికి వెళ్లాను.

మామూలుగా తెల్లవారు ఝామున మొలుకువ వచ్చినప్పుడు, యాభై గజాల దూరంలోనే యిల్లు

గనుక, ఒకసారి హాస్పిటల్‌కు వెళ్లా. ముందుగా ఇన్ పేషెంట్స్‌ను చూడడం అలవాటు. అలా వెళ్లేసరికి, రూపవతి వున్న రూమ్ తలుపు దగ్గరకు వేసి వుంది. మధ్యలో పిల్లాణ్ని పెట్టుకుని, రఘు, రూపవతి మంచం మీద పడుకుని వున్నారు. రూపవతి తల్లి చాపవేసుకుని కింద పడుకుని వున్నది. అంతా సవ్యంగానే వుందని నిర్ధారించుకుని వచ్చేశాను. నిజానికి ఈ వుదంతం యిక్కడితో ఆపవచ్చు. కాని ఇంకొక్క విషయం చెప్పాలని వున్నది.

ఇక రూపవతిని తీసుకువెళ్లవచ్చు అని రఘును పిల్చి చెప్పాను, రఘు లోపలికి వెళ్లి వచ్చి..''రూప యింకా కొంచెం భయం అనే అంటున్నదండీ, ఎల్లుండి తీసుకు వెళ్తాము!'' అని అన్నాడు.

సరేనని వాళ్లని యింకో రూమ్‌కు మార్చాను. వెళ్ల బోయేముందు రూపవతి నా రూమ్‌లోకి వచ్చి- గభాల్న వంగి నా కాళ్లు పట్టుకుని నమస్కరించింది.

''ఏమిటిది, ఇలాంటివి నాకు గిట్టవు.'' అని ఆమెను లేపాను.

''జన్మ జన్మలకి మీ రుణం తీరదండీ, డాక్టరు గారూ. దీపం పెట్టినప్పుడల్లా మిమ్మల్ని తల్చు కుంటాను.'' అంది కళ్లుతుడుచుకుంటూ.

రఘు నా చేతిలో పైకం వుంచాడు.

ఆ రోజుల్లో హాస్పిటల్ వున్నందుకు, సర్వీస్ చార్జస్ యేమైనా రోజుకు పదిరూపాయలు తీసుకునే వాణ్ని. అయితే వీళ్ల వద్ద అయిదురోజులకూ వంద రూపాయలు తీసుకుందామనుకున్నాను. నాచేతిలో రఘుపెట్టిన పైకం వెయ్యిరూపాయలు!

''రఘూ నేను వంద తీసుకుందామనుకున్నాను- మీ మందులూ, అన్నీ మీరే తెచ్చుకున్నారు. సరే, రెండువందలు తీసుకుంటున్నాను.'' అని మిగతా పైకం అతనికి తిరిగి యిచ్చాను.

''నిజానికి, యెంతయిచ్చినా, మీరు మా యింటి దీపాన్ని నిలబెట్టినందుకు సరిపోదండీ.. మీరు తీసుకోవాలి, తప్పదు.'' అని నాచేతులు పట్టుకున్నాడు.


''అలా తీసుకుంటే నాకు మాత్రం అరగొద్దూ! అయినా నేను గొప్పగా చేసిందేమీ లేదు. రూపవతి తక్కువ మోతాదు తాగింది. వెంటనే హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. మా రాములు కడుపు ఖాళీ అయ్యేట్లు కక్కించాడు. పురుగుల మందుకు విరుగుడుగా యేం మందులు వాడాలో అవి వాడాము. అయినా అది నా వృత్తి ధర్మం..నేను చేశాను. రెండు వందల కంటే తీసుకోను.'' అని స్పష్టంగా చెప్పాను. రూపవతి కూడా వచ్చి బతిమలాడింది. అయినా నేను ఒప్పుకోలేదు. ఇక చేసేది లేక రూపవతి వెళ్తూ- ''మా బాబుకు బలానికి యేదైనా మందు రాయండి.'' అని అడిగింది.

'' ఏమీ అక్కరలేదు- నీ కొడుకు బాగానే వున్నాడు.'' అని చెప్పి వాళ్లను పంపేశాను. ఇంతలో బూసామి వచ్చాడు. ''వాళ్లేం పేదోళ్లు గాదండీ, నా అల్లుడు కూడా ఒక మాదిరి బూసామే..'' అని నచ్చజెప్పబోయినా నేను వినలేదు.

ఆతర్వాత ఆ చుట్టుపక్కల నాలుగైదు వూళ్లలో ఇది కథలు, కథలుగా చెప్పుకున్నారట. బూసామే ప్రచారకుడు. చేతిలోపడిన డబ్బులను వెనక్కి తిరిగి యిచ్చిన డాక్టరు యెవరైనా వున్నారా? 'ఇటల్ డాక్టరు తప్ప!' అని. దాని ప్రభావం వలన అతర్వాత ఆ చుట్టుపక్కల వూళ్ల నుండి, వచ్చే బస్సులో ప్రతి రోజు కనీసం పదిమంది పేషెంట్లు, మా హాస్పిటల్ వద్ద దిగేవారు.

జనం వస్తే- జనం వెంటే ధనం వస్తుంది. పొదుగు కోసి పాలు తాగనవసరంలేదు.

★



## రాంతో రాం రాం...

రాంగోపాల్‌వర్మ మరో మర్మ సృష్టి అయిన అంతర మాలి అనుకున్నంతగా రాణించకపోవడంతో నిరాశపడిందో ఏమో.. ఇక తనకీ రామ్‌గోపాల వర్మకి రాం రాం అంటూ చేతులెత్తేసింది. మొట్టమొదటిసారిగా మనసు విప్పి మాట్లాడ్తున్నా నన్ను నమ్మండి. అంటూ బేలగా మారిపోయింది పాపం. ఎందుకిదంతా అంటే- తనిక అనవసరమైన తలనొప్పుల్లో ఇరుక్కోదలచుకోలేదట. అందుకని వర్మనుంచి దూరం కావడానికే నిశ్చయించుకున్నానని చెప్తుంది. బాధ మాటొస్తే వేయకుండా వుంటుందా అంటుంది. మరి వదనంలో తొంగిచూస్తున్న నీలినీడల మాటేమిటని అడిగితే... వర్మ దగ్గర పప్పులుడికినట్టు అందరి దగ్గరా వుడుకుతాయా అంటే 'తొంభయితొమ్మిది శాతం వుడకవు' అంటూ నిజం వొప్పుకుంటుంది. పాపం. తన జీవితంలో రామ్‌గోపాల్ వర్మ పాత్ర మరపురానిదని నిజంగా మనసులో మాట చెప్పింది. మనిషి మారినా మనసు మారునా అంటే- అంతర మాలినే మరి.